బంజారా హిల్స్...
ఓ పోష్ బంగ్లాలో విషాద
ఛాయలు...
శంకరం గారింట్లో వారి కుక్క
చనిపోయింది. దానిపేరు
'టైసన్'
వచ్చే వాళ్లు పోయే వాళ్లు
చాలా హడావిడిగా ఉంది.

★★

యమలోకం...
"చిత్రగుప్తా! ఎవరాజీవి?"
అడిగాడు యముడు
"టైసన్ ప్రభూ!" చిత్రగుప్తుడి
సమాధానం
"జాతి" అని అరిచాడు
యమధర్మరాజు
"కుక్క ప్రభూ!"
"తప్పులు... శిక్ష....?"
"చాలా మంచి కుక్క ప్రభూ,
స్వర్గం ఖాయం చేశాను!!"



# ఓ కుక్క ఆత్మ కథ - గొల్లపూడి శ్రీనివాసరావు

ఇంతలో సదరు కుక్క కల్పించు కుంది.
"క్షమించండి ప్రభూ —నాకు నరకమే కావా ల"ంటూ ప్రాధేయపడింది.
ఇద్దరూ బిత్తరపోయారు... యమలోకంలో నిముషంపాటు నిశ్శబ్దం.
"అసలు నరకమంటే ఏమిటో తెలుసా?" వెకిలిగా అడిగాడు చిత్రగుప్తుడు
"ఏం మాట్లాడుతున్నావో తెలుసా?" రెట్టించాడు యముడు
"తెలుసు ప్రభు —భూ లోకంలో స్వర్గసుఖాలు నిండుగా అనుభవించాను, ఇప్పుడు నేను నాలాగే బ్రతుకదలుచుకున్నాను. నాకు నరకమే కావాలి... మన్నించండి ప్రభూ!" అంటూ మరీమరీ ప్రాధేయపడింది కుక్క. 'భూలోకంలో స్వర్గసుఖాలా?' మతిపోయినంత పనైంది యముడికి. చిత్రగుప్తుడు చిత్రంగా నవ్వుకొంటుండగా కుక్క తన దీన స్వరంతో తన స్వీయకథ చెప్పసాగింది.

శంకరం గారిది ఒక పెద్ద కంపెనీలో పెద్ద ఉద్యోగం. నన్ను చిన్నప్పుడే మా కుటుంబం నుండి వేరుచేసి తెచ్చుకున్నారు. నేను చాలా అందంగా ఉండేదానినట. ఆయనకీ —వాళ్ల కుటుంబ సభ్యులకీ కుక్కలంటే చాలా ఇష్టం — అందులోనూ నేనంటే మరీ.

నాకు రోజు స్నానం, సెంటు, మంచి బిస్కెట్లు -వేళకు ఆహారం, అందరూ ఏదో సందర్భంలో ఎత్తుకునే వారు. మెర్సిడెస్ బెంజ్ కారులో రోజూ పొద్దున్నే ట్యాంక్ బండ్ తీసుకెళ్లేవారు. డాక్టర్ల దగ్గరకి తీసుకెళ్లినా ఆరోగ్యం కోసం ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు చాలా ఖరీదైన భోజనం పెట్టేవారు.

అంతా బాగానే ఉండేది ఆ ఊరకుక్క శివ వచ్చేంత దాక మా ఇంటి పక్కనే ఓ కొత్త బంగ్లా కట్టడానికి ఏదో పల్లెటూరి నుండి కూలీలొచ్చారు. వాళ్ళలో రామిగాడనే కూలి తన తోబాటు ఈ పొగరుబోతు శివను తెచ్చుకున్నాడు. ఆ రోజు వరకు నాకు అర్థం కాలేదు నేనెంత దుర్భరంగా బ్రతుకుతున్నానో.

వాడికుక్క గాలికి తిరిగేది —సాయంత్రం కాగానే తినేది. పగలూ రాత్రి బాధ్యత లేకుండా రోడ్లమీద తిరిగే మరో నాలుగు కుక్కల్ని వెంటేసుకుని ఊరంతా తిరిగేది. అలా తిరగడాన్ని ఆ యా ప్రాంతంలో బేజిమ్మ — బేఫికర్ అంటారు. కొందరు మనుషులూ అలాగే తిరుగుతారు. అలా తిరగడాన్ని ఇష్టపడతారు.

దానికి ఎక్కడలేని పొగరు ఎవరన్నా అలా రోడ్డుపై వెళ్తుంటే ఏ కారణం లేకుండానే బొయ్యిమని మొరిగి భయపెట్టేది. చిన్న పిల్లలకు అదంటే భయం.

ఇక వర్షాకాలం మొదలైందంటే చాలు ప్రతీ ఆడకుక్కతో కలిసేది అలా కన్పించినప్పుడల్లా ఈర్ష్యతో నా ఒళ్లు రగిలిపోయేది. ప్రకృతి నాకు కల్పించిన చిత్తకార్తెకామం ఎంత అణుచుకున్నా ఆగక ఆఖరికి కన్నీళ్లుగా కారిపోయేది.

శంకరం గారింట్లో వాళ్ళకి అలాంటి దృశ్యాలు నచ్చవేమో గేటు ముందు శివ ఆడకుక్కలతో ఉన్నప్పుడల్లా శంకరంగారు రాళ్లు విసిరేవారు. కానీ దానికి మాత్రం ఆ యావ తప్ప మరో లోకం కనపడేది కాదు కాబోలు ఆ సమయంలో ఓ రోజు మా ఇంటి ముందు నుండి వెళ్తుంటే అసహ్యంతో ఉమ్మేశాను దాని మొహం మీద. అంతే అది వెంటనే

గయ్యమంటూ గొడవకొచ్చేసింది. ఆ రోజు దాని మాటలు విన్న తర్వాత నేనున్న స్వర్గం ఎంత గొప్పదో తెలిసింది. ఇదిగో అది అన్న మాటలు.

'చూడూ! నువ్వెంత బంగ్లాలో ఉన్నా నువ్వు కుక్కవన్న సంగతి మర్చిపోకు. అసలు నీజాతేంటి ఇటు కుక్కవు కాదు మనిషివి కాదు. ఏ మాత్రమన్నా స్వేచ్ఛ ఉందా? ఎప్పుడన్నా తనివితీరా మొరిగిన జ్ఞాపకముందా? అసలు నాలా కుక్కలా ఎప్పుడైనా ప్రవర్తించావా? ఆ మనుషుల మధ్య అతి నీచంగా బ్రతుకుతూ వాళ్లు చూపేదంతా ప్రేమనుకొని... గొప్పదానివనుకొని మురుస్తున్నావా? ఈ బేకార్ బతుకు బతక్కపోతేనేం పైగా నన్నుచూసి ఉమ్మేస్తావా? ఎంత ధైర్యం ఒక్కసారి బయటకొచ్చి చూడు ముక్కలు ముక్కలు చేస్తా నాపైనే ఉమ్మేస్తావా?' అంటూ నాపై ఉమ్మేసి పోతూ చివరగా అదన్న మాటేంటో తెలుసా? 'నీలా నేను పెంపుడు కుక్కను కాదు, ఊరకుక్కను జాగ్రత్త 'అంటూ వెళ్లిపోయింది.

ఆశ్చర్యపోయాను. దానితో తిరిగే కుక్కలన్నీ నన్నుచూసి అసూయపడేవి కొన్నిసార్లు నన్నుచూసి అదృష్టమంటే నీది... రాజాలా బ్రతుకుతున్నావంటూ పొగిడేవి. కాని మొదటిసారి ఆ శివ నన్ను తిట్టడం విన్నాకా వాడి మాటల్లో నిజం ఉందనిపించి ఆ ఇంట్లో మనుషులు చూపించే ప్రేమపై అనుమానం పెరిగి వాళ్ల పెంపకం వెనుక ఉద్దేశాల్ని గమనించసాగాను.

శంకరంగారు ఇంట్లో ఉన్నప్పుడు ఎవరన్నా వస్తే —నేను మొరిగితే చాలా అసహ్యించుకునేవారు, కసిరేవారు నా కన్నా గట్టిగా మొరుగుతూ, అప్పుడప్పుడూ కొట్టేవారు. ఇంగ్లీష్‌లో ఏదో మాట్లాడేవారు నాకు అర్థం అయ్యేది కాదు.

నా కుక్కభాష తనకర్థం కానప్పుడు తన ఇంగ్లీష్ నాకెందుకు అర్థం కావాలన్నది నాకెప్పుడూ తోచేది.

ఇక శంకరంగారి కొడుకు రఘు —నన్ను మేడపైకి ఎత్తుకెళ్లి ఎదురుమేడపై ఉన్న అమ్మాయిని చూస్తూ నన్ను ముద్దు పెట్టుకునేవాడు. లేనిపోని గారాభం చేసేవాడు —కానీ వాడికంటే ఆ అమ్మాయి నన్నే ఆసక్తిగా చూస్తుండెదెప్పుడూ.

శంకరం భార్యా! నన్ను ఏ మాత్రం పట్టించుకునేది కాదు. బహుశా నేనంటే ఏదన్నా భయం ఉండొచ్చు.

కుక్కగా నాకేం కోర్కెలుండవనుకున్నారో —ఉన్నా వాళ్ళకి సంబంధంలేదనుకున్నారో —నా సహజాతాలు వాళ్లకనవసరం అనుకున్నారో గానీ ఒక రోజు నన్ను డాక్టరు దగ్గరికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి ఏవో మందులు, ఇంజెక్షన్లూ ఇప్పించారు. అవి చిత్తకార్తె దినాలు.

ఎంతసేపూ తన స్వార్థం తప్ప మరొకటి పట్టని మనుషులని చూసి చూసి అసహ్యమేసింది నాకు, ఆ తర్వాత నాలో నేను కుములుతూ, క్షోభిస్తూ..

నేను నాలా బ్రతుకలేకపోయానన్న ఒకే ఒక్క బెంగతో బ్రతకలేక పోయాను మునుపటిలా.

అసలు వాళ్లలో కూడా మానవత్వం, కరుణ చచ్చిపోయింది. తమ స్వప్రయోజనాల కోసం తల్లి మరణాన్ని —తండ్రి చావుని కూడా అవసరానికి ఉపయోగించుకోడానికి దిగజారారు. అంతెందుకు ఒక్కసారి క్రిందకు చూడండి నా శవాన్ని ఇంకా తీయలేదు. అక్కడి మనుషులు ఆడుతున్న నాటకాన్ని చూడండి అంది కుక్క.

యముడు —చిత్రగుప్తుడు ఓ సారి క్రిందకు చూశారు.

చూడండి. ఈ వెధవలెవ్వరి దగ్గరికి నేనెప్పుడు వెళ్లిన జ్ఞాపకం లేదు. కానీ నా చావుని కూడా శంకరంగారి ప్రాపకం కోసం వాడుకుంటున్నారు. శంకరం వాళ్లందరి మాటలూ, ఓదార్పులు, విని చాలా ఆనందిస్తున్నారు. అయినా తనకీ తెలుసు వాళ్ళ అసలు స్వరూపాలు, కానీ ఏం చేస్తాడు —తనూ అదే టైపు కదా! నటించకపోతే గౌరవం దక్కడం, పొందడం అసంభవమక్కడ.

**

శంకరం గారింట్లో...

తనకింద పనిచేసే జనరల్ మేనేజర్ విశ్వనాథం 'అయ్యో ఎంతపని జరిగిందండీ మీ టైసన్‌కి నేనంటే చాలా ఇష్టం. నేను రాగానే మొదట పలకరించేది మీ టైసనే చాలా ఘోరం జరిగి పోయిందం'డీ.

ఇంకో ఆఫీసరు 'చాలా సారీ సార్ —కుటుంబంలో పెద్దలోటు, నేనెప్పుడొచ్చినా పలకరింపుగా తోకాడిస్తూ నా దగ్గరకొచ్చేది' పెద్ద నిట్టూర్పు.

ఇంకొకడు ఏంటో సార్ నమ్మలేకుండా ఉన్నాను. నేనెందుకో విపరీతంగా అటాచ్‌మెంట్ పెంచుకున్నాను టైసన్ లేదంటే "ఇట్స్ రియల్లీ అన్‌బిలీవబుల్" సన్నగా దగ్గు.

చూడండి. ఈ వెధవలెవ్వరి దగ్గరికి నేనెప్పుడు వెళ్లిన జ్ఞాపకం లేదు. కానీ నా చావుని కూడా శంకరంగారి ప్రాపకం కోసం వాడుకుంటున్నారు. శంకరం వాళ్లందరి మాటలూ, ఓదార్పులు, విని చాలా ఆనందిస్తున్నారు. అయినా తనకీ తెలుసు వాళ్ళ అసలు స్వరూపాలు, కానీ ఏం చేస్తాడు —తనూ అదే టైపు కదా! నటించకపోతే గౌరవం దక్కడం, పొందడం అసంభవమక్కడ.

అంతెందుకు నిన్న నేను చావడానికి రెండు గంటల ముందుకూడా ఆ వెధవకుక్కలన్నీ నన్ను పలుకరించవొచ్చాయ్ నీకేటి స్వర్గ సుఖాలనుభవిస్తున్నావ్ —ఉన్నవాడింట్లో చావుకూండా పెళ్లే అన్నాయి. నిజంగా మీరు చెబుతున్న స్వర్గం —నేను చూసిన స్వర్గం ఒక్కటే కనుక —దయచేసి నన్ను నరకానికే పంపండి! అంటూ మరొకసారి ప్రాధేయపడింది. ఇంకో కోరిక అంది ఆఖరిసారి "మళ్లీ నాకు జన్మంటూ ఉంటే —కుక్కగానే పుడతాను అదీ అసలైన ఊరకుక్కగా —స్వేచ్ఛగా నాలా నేను బ్రతుకడానికి" అంటూ ముగించింది. యముడూ, చిత్రగుప్తుడూ ఒకరి మొఖాలొకరు చూసుకున్నారు ప్రశ్నార్థకంగా. ●

## రమ్యకు గాడ్‌ఫాదర్ ఎవరు?



ఏ గ్లామర్ హీరోయిన్ అయినా ఎక్కువకాలం సినిమారంగంలో ఉండాలంటే గాడ్‌పాదర్ అన్నా ఉండాలి లేదా సామర్థ్యమైనా కావాలి.

అటు గ్లామర్ తారగానే కాక మంచి నటిగా కూడా పేరు తెచ్చుకున్న రమ్యకృష్ణ ఆటుపోట్లను తట్టుకొని ఇవ్వాళ్టికి కొత్త తరం నాయికలతో పోటీ పడటం విశేషం.

ఇటీవల ఆమె పడిన మానసిక క్షోభ, అనుభవించిన టెన్షన్ తరువాత కూడా అగ్రహీరోలతో నటించడం మాటలుకాదు. ఏమైనా రమ్యకృష్ణకు తెలియకుండానే గాడ్‌ఫాదర్‌లు ఉన్నారని దీనినిబట్టి తెలుస్తోంది.